తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

- ఫామ్ 6, 7, 8 లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో వంద శాతం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఓటర్ల జాబితా సవరణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడానికి అధికారులందరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ప్రత్యేక ఎలక్టరోల్ పై బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితంగా పరిశీలన చేసి పటిష్టవంతంగా జాబితా రూపొందించాలన్నారు. వెరిఫికేషన్ కోసం -3లో



విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 30, డిసెంబర్ 2023 | 8 పేజీలు

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- జగనన్న విద్యాదీవెన కింద 29.384 మంది విద్యార్థులకు సంబంధించి రు.20.62 కోట్లు జమ : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం జగనన్న విద్యాదీవెన ద్వారా రాష్ట్రంలోని 8.09 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.584 కోట్ల రూపాయలను నేరుగా తల్లుల ఖాతాల్లో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాల 4వ విడత ఫీజ్ రీయింబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన బహిరంగ సభ నుండి బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమచేసారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సోషల్ వెల్ఫేర్ డిడి. జాకీర్ హుస్సేన్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై 2023 నుండి సెప్టెంబరు 2023 త్రైమాసాల 4వ విడత జగనన్న విద్యా దీవెన కింద 29.384 మంది విద్యార్థులకు సంబంధించి 27.264 మంది తల్లుల ఖాతాల్లో రు. 20.62 కోట్లు నేరుగా జమచేశామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని చదువులో రాణించలన్నారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరం కాకూడదని చదువుల ఖర్చుతో తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదన్న లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. అర్హులైన విద్యార్థులందరూ జగనన్న విద్యాదీ వెన పదకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, చేతుల మీదుగా విద్యార్థుల తల్లులకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంబంధించి సమస్యలును తన దృష్టికి తీసుకురండి: కలెక్టర్

ఎన్నికలకు సంబంధించి ఏ సమస్య అయినా చివరి నిమిషంలో కాకుండా ముందే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రాయచోటి లోని కలెక్టరేట్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్... ముసాయిదా ఓటర్ జాబితా, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... విజయవాడలో ఎన్నికల సంఘంతో ఈ నెలలోనే సమీక్ష జరిగిందని, అన్నమయ్య జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించడం జరిగిందన్నారు. సున్నితమైన మరియు అతి సున్నితమైన పోలింగ్ స్టేషన్స్ కు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉంటే త్వరగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. బోగస్ దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలో తీసుకోబోమని అటువంటి దరఖాస్తులు ఇచ్చిన వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. స్వీప్ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ.. ప్రజలను ఎక్కువగా భాగస్వామ్యం చేసి ఆ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడం..

జగన్ రెడ్డి నైజం

- నవరత్నాలు కాదు.. నవ మోసాలు..
- హామీల అమలులో 85% ఫెయిల్యూర్
- జగన్ రెడ్డి ఎన్నికల హామీలపై పుస్తకం విడుదల చేసిన చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్పుకుంటూ డప్పు కొట్టుకొంటున్న నవరత్న సంక్షేమ పథకాలు అన్ని ఒట్టి బూటకమని, అవి రాష్ట్ర ప్రజానీకాన్ని నిలువునా మోసం చేసే నవ మోసాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్రాజు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలపై " నవరత్నాలు-నవ మోసాలు "అన్న పేరుతో చమర్తి శుక్రవారం తన కార్యాలయంలో పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో కనీసం 15 శాతం కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పడం హాస్యాస్పదమని, ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలని ఆరాటపడే వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని ఆరోపించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడానికి నైతిక బాధ్యత వహిస్తూ -3లో

వైసీపీ హామీల అమలుపై..

డిబేట్‌కు రెడీ

95% హామీలు అమలు కాలేదన్నా ఆధారాల ప్రతులు విడుదల

టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగన్ రెడ్డి తాను పాదయాత్రలో చెప్పిన హామీలు 15% నెరవేర్చి, 95% నెరవేర్చానని అబద్దాల డబ్బా కొడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి లెక్కలేసి తేల్చి చెప్పారు. ద్వారకా నగర్ లో ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు డిబేట్‌కు వస్తే , 15% పైబడి హామీలు అమలు కాలేదని తాను లెక్కలతో సహా నిరూపిస్తానని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందించిన వైద్యానికి ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో, ఇక వైద్యం అందించబోలేమని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల యాజమాన్యాలు చేతులెత్తేశాయని అన్నారు. చంద్రబాబు అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీకి విరుద్ధంగ, మద్యం ఆదాయాన్ని 15 ఏళ్ళ బ్యాంకులకు తాకట్టు పెట్టి, నాసిరకం మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని, మద్యనిషేధం అంటే ఇదే నా అని ఆయన ప్రశ్నించారు. జల యజ్ఞంతో ప్రాజెక్టును పూర్తి చేస్తామని,72 శాతం పూర్తి అయిన పోలవరంలో ఒక శాతం కూడా పూర్తి చెయ్య లేక పోయారని, ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయక, ఎవరికి లబ్ధి చేకూర్చారని, ఆఖరకు రెడ్లకు కూడా జగన్ మోసం చేశారని అన్నారు. బీసీ సంక్షేమానికి తూట్లు పొడిచి, మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసారన్నారు. ఒక్క పరిశ్రమ రాకపోగా, ఉక్కు పరిశ్రమ ఊసే లేదన్నారు. అవగాహన రాహిత్యంతో జగన్ విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని -2లో

ప్రొద్దుటూరుకు తాగునీటి సమస్య పరిష్కారం

ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమృత్ పథకం ద్వారా రూ.130కోట్లు ఖర్చు చేసి ప్రొద్దుటూరుకు త్రాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బుడ్డాయిపల్లె వద్ద పైప్‌లైన్ వేసిన చోట్ల రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పత్రికల వారితో మాట్లా డుతూ ప్రొద్దుటూరుకు శాశ్వతంగా నీటి పరిష్కా రం కోసం మైలవరం నుండి పైప్‌లైన్ ద్వారా 2కుళాయిల వద్ద నీటిని శుద్ధి చేసి అక్కడి నుండి ట్యాంకులకు సరఫరా చేసి 41వార్డులలో ప్రజలకు పూర్తిగా ప్రతిరోజు త్రాగునీరు అందించడం జరుగుతుం దన్నారు. బొల్లవరం, బుడ్డాయిపల్లె, శ్రీనివాస్‌నగర్ లకు ఇంటర్ కనెక్షన్ చేయాల్సి ఉందని, మూడు రోజులలో ఇంటర్ కనెక్షన్ పనులను పూర్తి చేసి పై ప్రాంతాలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తామని తెలిపారు. ఎస్సీఎన్ఆర్ కళాశాలలో ఒక నూతన ట్యాంక్ మరియు మౌలానాఆజాద్ వీధిలో ఒక కొత్త ట్యాంక్, భారత్ థియేటర్ వద్ద ఒక ట్యాంక్ నిర్మాణం చేపడుతామని, ఈ 3 కొత్త ట్యాంకులతో పాటు 10పాత ట్యాంకుల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. ప్రొద్దు టూరు ప్రజలకు త్రాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో 50వేల మెజార్టీతో ప్రొద్దుటూరు ప్రజలు గెలిపించారని ప్రజలకు అభివృద్ధి, మౌలిక వసతులు ఏర్పాటుతో పాటు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తానని చెప్పిన ప్రకారం చేయడం జరుగుతోందన్నారు. కళ్ల ముందు ఇంత అభివృద్ధి చూస్తు కళ్లులేని కబోదిల్లా తెలుగుదేశం నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఎవరి హయాంలో అయితే అభివృద్ధి జరుగుతుందో వారికే తిరిగి పట్టం కడ్తారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, పట్టణ మహిళాఅధ్యక్షురాలు కోనేటి సునంద, పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, కౌన్సిలర్లు పరికాటి ఓబుల్‌రెడ్డి, కమాల్‌బాషా, అనిల్‌కుమార్, మీగడ చంద్ర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవులకు సీపీఐ అండ

విశాలాంధ్ర-కడప రూరల్ : స్వాతంత్రోద్యమ చరిత్ర కలిగి త్యాగాలతో పునీతనమైన సిపిఐ కష్టజీవులకు అండగా ఉంటుందని మాజీ జిల్లా కార్యదర్శి (జిల్లా కార్యవర్గ సభ్యులు) పులి కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్,అంబేద్కర్ నగర్ వద్ద సిపిఐ జెండా ఆవిష్కరణ చేపట్టారు. 2024 ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కడప సమగ్ర అభివృద్ధి కోసం జగన్ ప్రభుత్వం తగు నిధులు కేటాయించకుండా మొండికేస్తున్నదని మండిపడ్డారు. 14వ డివిజన్ సిపిఐ నాయకులు పగడపూల మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, నగర కార్యవర్గ సభ్యులు వడ్ల భాగ్యలక్ష్మి , సిపిఐ శాఖ సభ్యులు జన్నే రాముడు, ఊదు రాముడు, పుష్పావతి, సాలమ్మ, పుల్లన్న, అరుణ, లక్ష్మమ్మ, రమణమ్మ ,టి రంగమ్మ, రాజు, కల్పన, సుధారాణి, నాగలక్ష్మి,సుబ్బమ్మ, రూతు, రేణుక, మహ లక్ష్మి, నాగలక్ష్మి, ఓబులమ్మ, మునయ్య, ఉమాదేవి, అనంతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినులకు వాటర్ బాటిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు కూల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజులు పురస్కరించుకుని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఈ వాటర్ బాటిల్లను సమకూర్చారు. వీటిని శుక్రవారం వైసిపి మండల కన్వీనర్ చంద్రబాబుల రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మ, ఎంపిపి ఎస్. లక్ష్మిగాయిత్రీ, వైస్ ఎంపిపి బాబా షరీఫ్ ఉపాధ్యా యులు చెరుకూరు శ్రీనివాసులు, ఎంపిటిసి పఠాన్ రహంతుల్లా, వైకాపా యువనేత విశ్వనాథ్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

పేదల అండ సిపిఐ జెండా

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణం లోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న క్షవర వృత్తిదారుల సంఘం నాయకుడు కలసపాడు తిరుమల కొండయ్య నాయకత్వం లో 20 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పక్షాన అణగారిన ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కాగితాలపై కనబడుతుంది తప్ప ప్రజల జీవన విధానంలో, మౌలిక సౌకర్యాలలో కనపడలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్ధుళ్ళపల్లి బాలు. జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ ,పట్టణ కార్యదర్శి ఈ నాగేష్ డి హెచ్ పి ఎస్ పట్టణ కార్యదర్శి మునిరత్నం పాల్గొన్నారు చేరిన వారిలో తిరుమల కొండయ్య. రామకృష్ణారెడ్డి నాగ సుబ్బయ్య, నాగయ్య ,నరసింహులు తో పార్టీ దాదాపు 20 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది.

అచ్చెన్నాయుడును కలిసిన అబినేత్ర



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ను, టిడిపి పొలిటికల్ బ్యూరో మెంబర్ టిడి జనార్ధన్ లను టిడిపి కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జి.అబినేత్ర కలిశారు. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో ప్రజల్లో భాగా తిరిగి పార్టీ బలోపేతం కోసం కష్ట పడేవారికి, గెలిచే అభ్యర్థులకు టికెట్లు ఇస్తే విజయం సాధిస్తారని వారి ఎదుట నా అభిప్రాయాన్ని వ్యక్తం చేశామన్నారు. టిడిపి లో చేరిన నాటి నుండి నేటి వరకు పార్టీ మారకుండా పార్టీలో కష్టపడి పనిచేస్తున్నానని అధ్యక్షుల వారికి గుర్తు చేశానన్నారు.రెండు నియోజకవర్గాలలో పార్టీ ఆదేశానుసారం టికెట్ ఏవరికి ఇచ్చినా కలసి పని చేస్తానని హామీ ఇచ్చానన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని రాష్ట్ర అధ్యక్షులతో, పొలిటికల్ బ్యూరో మెంబర్ తో పేర్కొన్నానన్నారు.

ఈకేవైసీ కోసం గ్యాస్ వినియోగదారుల పడిగాపులు

విశాలాంధ్ర-పులివెందుల: ఈకేవైసీ కోసం వంట గ్యాస్ వినియోగదారులు పడికాపులు కాస్తున్నారు. గ్యాస్ వినియోగదారులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు చర్చ నడుస్తోంది. ఎన్నడూ లేని విధంగా గ్యాస్ వినియోగదారులందరూ నీకేవైసీ చేయించుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పైగా ఇకనుంచి ఈ కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామనే ప్రకటనతో వినియోగదారులలో ఆందోళన కలుగుతుంది. ఒక్కసారిగా పీకేవైసీ చేయించు కోవాలని ప్రకటన రావడంతో వినియోగదారులం దరూ ఏజెన్సీ కార్యాలయాల వద్దా బారులు తీరుతున్నారు. ఎంతవరకు ఎప్పటిలోగా ఈ కేవైసీ వేయించు కోవాలన్నా విషయంపై ఇంతవరకు స్పష్టత లేదు. ఈ కేవైసీ చేయించుకునే విషయమై అధికారికంగా ప్రకటన రాకపోవడంతో గ్యాస్ వినియోగదారుల్లో అయోమయం నెలకొంది. గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయించుకోవాలంటే కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే గంటల తరబడి వేచి చూడాలంటే వ్యవసాయ కూలీలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థి తుల్లో ఈ కేవైసీ ఎలా అన్న ప్రశ్న తలెత్తుతోంది. పైగా గ్యాస్ వినియోగదారుల ఇంటి వద్దనే ఈ కేవైసీ చేయించాలని పలు స్వచ్ఛంద సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఆ దిశగా గ్యాస్ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయ కుండా ఈకేవేసి చేయించుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

అయ్యప్పస్వామి పూజలో 'భూపేష్'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలం బొడిగోరుపల్లె గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ అయ్యప్పస్వామి పూజా కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు అయ్యప్పమాలదారులు పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరు అయ్యప్పస్వామి దర్శనార్థం శబరిమలై వెళుతున్న నేపథ్యంలో వారి ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చిన భూపేష్ పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని మొక్కుకున్న ట్లు వివరించారు. వర్షా భావ పరిస్థితులతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన కర్షకులకు మనోధైర్యం ప్రసాదించాలని హరిహర పుత్రుడిని వేడుకున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో న్యాయాన్ని కాపాడి ధర్మానికి విజయం చేకూర్చాలని అయ్యప్పస్వామిని మొక్కుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం- రహదారులు అధ్వానం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని పారిశుధ్యం పడకేసిందని, దీంతో రహదారులన్నీ అధ్వా నంగా మారాయని కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, బాలం సుబ్బరాయుడులు తెలిపారు. పంచాయతీ పరిధిలో శుక్రవారం వారు పలు ప్రాంతా లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలో చాలా ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టక పోవడంతో ఆయా ప్రాంత ప్రజలు అధికారుల తీరుపై అసహనానికి గురువుతున్నా రన్నారు. ఏళ్ల తరబడి పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి అధ్వాన పరిస్థితులు ఎన్నడూ చూల్లేదని పెద్దలు చెబుతున్నట్లు వారు వెల్లడించారు. అధ్వానంగా ఉన్న రహదారులను చూస్తే అధికారులు ఉన్నారా లేరా అన్న అనుమానం కలుగుతుం దన్నారు. ఉంటే ఇలాంటి దుస్థితి ఎందుకొచ్చినట్లు అని వారు ప్రశ్నించారు. పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలని ప్రజలు ఘోషించినా అధికా రులు పెడచెవిన పెట్టడం దుర్మార్గ మన్నారు. రహదారులు అధ్వానంగా ఉండటంతో ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయా రు. అలాగే వివిధ రోగాలు కూడా ప్రబలే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి అధ్వానంగా ఉన్న రహదారుల పట్ల స్పందించి మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దాలని వారు కోరారు.

వైసీపీ హామీల అమలుపై డిబేట్‌కు రెడీ

(మొదటి పేజీ తరువాయి) ఆయన విరుచుకుపడ్డారు. జగన్ ఇచ్చిన హామీలు 85% అమలు చెయ్యలేదన్న ఆధారాల ప్రతులను ఆయన విడుదల చేశారు.పర్యటనల్లో పరదాల చాటున తిరిగే, జగన్ రానున్న ఎన్నికల్లో పరదాల చాటుకు వెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) మాట్లాడు తూ తనను అంతమొందించేందుకే, పథకం ప్రకారం తనకున్న సెక్యూరిటీని తొలగించారని, తన ప్రాణాలకు ఏమాత్రం హాని జరిగిన, అందుకు వైఎస్ జగన్, భారతి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బాధ్యులన్నారు. జగన్ పర్యటిస్తే, భద్రత కోసం మూడు వేల మంది అవసరమైనప్పుడు, మాజీ ఎమ్మెల్సీగా తనకు భద్రత అవసరం కాదా అని ఆయన ప్రశ్నించారు. పాత భవనాలను కూల్చి, కొత్తగా నిర్మించిన భవనాలను జగన్ ప్రారంభించేందుకు విచ్చేసే ఖర్చు, భవన నిర్మాణాల కన్నా ఎక్కువ అని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ఒక్కటి ఈ ప్రభుత్వం చేయలేదని అన్నారు. విత్తనమే భూమిలో పడకుంటే, ఇన్‌పుట్ సబ్సిడీ వర్తించదని, ఏ రకంగా జగన్ రైతులను ఆదుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చుకుంటూ, జగన్ పులివెందుల కాక వేరు నియోజకవర్గంలో ఎన్నికల్లో నిలబడితే, అక్కడే జగన్ పై పోటీకి తనను దింపాలని చంద్రబాబును కోరతానని ఆయన చెప్పారు.

ఆంజనేయరెడ్డికి తులసిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: కమలాపురం నియోజక వర్గం వీరపునాయుని పల్లెకు చెందిన ఆంజనే యరెడ్డి (పంతులు)ని శుక్రవారం పీసీసీ మీడి యా చైర్మన్ తులసిరెడ్డి పరామర్శించారు. ఇటీవలకాలంలో ఆంజనేయరెడ్డి గుండెకు సంబంధించి హైదరాబాద్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన ఆరోగ్యం కుదుట పడటంతో ఆంజనేయరెడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి వీరపునాయునిపల్లెకు వెళ్లి ఆంజనేయరెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఆయన ఆంజనేయరెడ్డికి అభయమిచ్చారు. ఆంజనేయ రెడ్డిని పరామర్శిం చిన వారిలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకు లు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు, వినయ్ తదితరులు ఉన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తిని అని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పేర్కొన్నారు. పార్టీ గుర్తులతో గెలిచిన ఏ ఒక్కరు ప్రజలకు న్యాయం చేయడం లేదని వారి స్వార్థం కోసం పనిచేస్తున్నారని దీనివల్ల ప్రజలకు ఎటువంటి లాభం జరగడంలేదని అందుకే తాను ప్రజల తరఫున ప్రజా సమస్యలపై పోరాటానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నానీ కావున ప్రజలు తనకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. శుక్రవారం అయినా రాజా ఖాన్ భాగ్ మసీదు వద్ద కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీలో ప్రవీణ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఎంజి ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాలలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దండపాణి శ్రీనివాస్ కుమార్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , భాస్కర్ యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాథరెడ్డి , వెలవలి పద్మనాభ రెడ్డి, టీఎన్టీయుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, జనసేన మురళి, జిలాన్ భాష, పొట్టిపాటి గంగాధర్, కెవి కృష్ణారెడ్డి,బిసిసెల్ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర,9వార్డ్ కరీముల్లా, 8 వార్డ్ సుర సుర శ్రీనివాసులు, పెన్నా నగర్ మజీద్, సూరి, భాష, అమృత నగర్ ఆర్ఎంపీ ప్రసాద్, పర్లపాడు చంద్ర , పాల్గొన్నారు.

త్యాగరాజ స్వామి నాలుగవ ఆరాధనోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: 2024 జనవరి 8న చిత్తూరు జిల్లా పులి చర్ల మండలంలో కల్లూరులో నిర్వహించనున్న త్యాగరాజస్వామి నాలుగవ ఆరాధన మహోత్సవములు జయప్రదం చేయాలని విద్వాన్ సుందుపల్లి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పీలేరు లోని కోటపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు లోని శ్రీ ప్రసన్న గౌరీ దేవి సమేత శ్రీ చంద్ర మౌళేశ్వర స్వామి ఆలయంలో ఎనిమిదవ తేదీన ఉదయం స్వామివారికి అభిషేకం పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం శాక్సోఫోన్, కచేరి, నాదస్వరం, కచేరి ఉంటాయని తెలిపారు. కార్యక్రమం లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో శివ కేశవ,నాగరాజా, గణేష్, ఎల్లయ్య, శ్రీరాములు, భవిత్, సుబ్రహ్మణ్యం,కృష్ణ,మనోజ్ పాల్గొన్నారు.

11వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బ రామిరెడ్డి, కన్నెల్లూరు మోటు లో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను, పెంచి పేద మధ్య తరగతి వారికి ఇబ్బందులు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి, జింకల భాష, ప్రతాప్ రెడ్డి, చెన్నయ్య, నాగార్జున, పవన్ కుమార్, అబ్దుల్ కరీం, శ్రీనివాసులు, వినయ్, సన్నీ, కొండయ్య యాదవ్, శేఖర్, వీర జగన్, జాషువ,శ్రీను, రాజు,మోహన్ రెడ్డి, చెన్నయ్య, చెన్నప్ప,భాగ్యమ్మ, తెలుగుదేశం జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి) వెళ్లినపుడు పేర్లు, చిరునామాలు, ఫోటోలు, అడ్రస్ ఇలా అన్ని వివరాలు పరిశీలించాలని, డబుల్ ఫోటోలు, డుప్లికేట్ ఓట్లు ఉంటే సరిచేయాలని సూచించారు. ఒక ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉంటే వారందరి ఓట్లు ఏ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయో సీరియల్ నెంబర్లు పరిశీలించాలన్నారు. సరైన కారణాలతో తొలగింపులు చేయాలని, అలాంటి తొలగింపులకు రికార్డు ఉండాలని సూచించారు. మరణాల కేసులు లేదా వలసలు మొదలైన వాటి తొలగింపులకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. ఫారమ్ 6 ఫారమ్-7, ఫారమ్-8 ల పెండిన్సిలు, అన్ ప్రాసెస్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్డీవోలు, రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

..జగన్‌రెడ్డి నైజం

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో వైఫల్యానికి ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఎమ్మెల్యేలపై నెట్టి వారిపై వ్యతిరేకత ఉందంటూ సాగు చూపి వేరే నియోజకవర్గాల్లో పోటీ చేయాలనే కొత్త నినాదాన్ని తెర పైకి తెచ్చారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా ఎన్ని కుట్రలు పన్నినప్పటికీ రాష్ట్ర ప్రజానీకం రానున్న ఎన్నికలలో వైసీపీ పార్టీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

2024లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నా: రమేష్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: 2024 జరుగు సాధారణ ఎన్నికలలో రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని రాయచోటి నియోజక వర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని సీసీ పల్లి పంచాయతీలో బాబు సూర్యటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు తిరిగి ముఖ్య మంత్రి అవుతారని పేర్కొన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజలలో తీవ్రమైన వ్యతిరేక భావం కలదని ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని, అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభు త్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం దుర్మార్గ మైన చర్య అని విమర్శించారు. ప్రస్తుత శాసన సభ్యుడు మూడు వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని చెప్ప డం హాస్యాస్పద మన్నారు. రాయ చోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఒక అభివృద్ధి పనైనా పూర్తయిందా అని దుయబెట్టారు. ప్రతి సంవత్సరం శంకుస్థాపన చేయడం తప్ప ఏ పని కూడా పూర్తి చేయలేదని తెలిపారు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నూలువీడు, చీమలచెరువు పల్లె, గుంటిమడుగు, తదితర గ్రామపంచాయతీలకు ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తానని ఎన్నికలలో ప్రజలకు హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిందని, అయితే ఆ ఎత్తిపోతల పథకం అటకెక్కిందని విమర్శించారు. ఎత్తిపోతల పథకం పూర్తి అయితేనే తాను మళ్లీ ఓట్లు అడగడానికి మీ గ్రామాలకు వస్తానని చెప్పిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రస్తుతం అది పూర్తి కాకపోవడంతో ఎలా ఓట్లు అడగడానికి వస్తాడని ప్రశ్నించారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అవినీతి పాలనను గద్దెదించాలి: జనసేన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్లలో శుక్రవారం హట్టాసంగా జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన సీనియర్ నాయకులు పి.వి.యస్ మూర్తి, సుంకర శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్, సురేష్‌బాబు రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి, బసివి రమేష్ బద్వేల్ నియోజకవర్గం వర్గ కోఆర్డినేటర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని శీలంశెట్టి లక్ష్మయ్య, శ్రీమతి శీలంశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల బలోపేతానికి శుభసూచకమన్నారు. రాష్ట్రంలో అరాచకమైన అవినీతి పాలన నడుస్తుందని జగన్ రెడ్డిని గద్దెదించేందుకే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. చేతగాని దద్దమ్మ పరిపాలన ఎటువంటి అనుభవం లేని నాయకుడు జగన్ రెడ్డిని ఇటువంటి నాయకుడు గద్దెదింపకపోతే రాష్ట్ర ప్రజలు ఎంతో నష్టపోతారని పేర్కొన్నారు. ఆర్థిక ఉగ్రవాది సంక్షేమాల పేరుతో బటన్ నొక్కుతూ 12 లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారన్నారు. జగన్ రెడ్డి అవినీతి పాలనను ఎండగట్టేందుకు గ్రామ గ్రామాన తిరిగి వారి మోసపూరిత ముసుగును తొలగించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. మాట తప్పను మడమ తిప్ప మని చెప్పి ప్రజలను మోస గించా రన్నారు. సమస్యల పోరాటా నికి జనసేన, తెలుగుదేశం పార్టీలు రెండు సిద్ధంగా ఉన్నాయ న్నారు. కడప జిల్లాలో రానున్న ఎన్నికలలో 8 సీట్లు జనసేన తెలుగుదేశం కైవసం చేసుకుంటున్నారు. కడప జిల్లా నడిబొడ్డున చాలెంజ్ చేసి చెబుతున్నాం రానున్న ఎన్నికలలో జగన్ రెడ్డిని పులివెందులతో సహా ఓడించి ఇంటికి పంపించేంతవరకు జనసేన, తెలుగుదేశం పార్టీలు నిద్రపోవన్నారు. రామన కాష్టమైన ఈ రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు జనసేన, తెలుగుదేశం పొత్తులు పెట్టుకున్నదన్నారు. ఈ పొత్తులను ప్రజలు ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కడప జిల్లాలో పెద్ద మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, టిడిపి నాయకులు రామ సుబ్బారావు, ఇమామ్ హుస్సేన్, జనసేన నియోజ వర్గ సమన్వయకర్తలు నందకిషోర్, మురళి, జిల్లా కార్యక్రమాల కార్యదర్శి ఖలీల్ భాషా, వెంకటేష్, మనోహర్, షేక్ ఇమ్రాన్, లకిడి, వంశీ తెలుగు దేశం నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణకి నిర్వహించి పట్టణంలో ర్యాలీగా గాంధీ మహాత్మా విగ్రహం వద్ద నివాళులర్పించారు.

నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్ర జూనియర్ లెక్చరర్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రవి(లెజెండ్) ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా డిఐఈఓ మౌల విచ్చేశారు. ఈ సందర్భంగా మౌల మాట్లాడుతూ రాష్ట్రంలోనే బలమైన సంఘముగా లెక్చరర్ల సంఘ అధ్యక్షులు రవి నాయకత్వాన లెక్చరర్ల అసోసియేషన్స్ బలపడిందని తద్వారా ఎన్నో ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి, పదోన్నతులు, సమస్యలు, ప్రతి అంశాన్ని రవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే రవి మాట్లాడుతూ లెక్చరర్స్ అందరి సమిష్టి కృషితోనే తమ సంఘం ముందుకెళ్తున్నదని వ్యాఖ్యానించారు. ఏ సమస్యలు వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని అలాగే 2024 సంవత్సరంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఇంటర్ బోర్డు కార్యదర్శి, కమీషనర్, ఉమ్మడి, నూతన జిల్లాల డిఐఈఓలకు, ఆర్‌ఐఓ లకు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సి పాళ్లు, కళాశాలల లెక్చరర్స్, బోధేనేతర సిబ్బందికి ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ల సంఘ నాయకులు డాక్టర్ హేమలత, రాజనాల, నాగసురేష్,గంగాధర్ నాయుడు, వంశీ, రాధాకృష్ణ, నాగవల్లి, కిషోర్ కుమార్, సత్య నారాయణ, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతంపై హర్షం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలో గురువారం జరిగిన సామాజిక సాధికారిక బస్ యాత్ర విజయవంతంపై ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎస్ సి, ఎస్ టి,బిసి, మైనారిటీ, పేదలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. తనపై అత్యంత ప్రేమ,అభిమానం ఉందనేది సామాజిక యాత్ర ద్వారా మరోసారి నిరూపించిన నియోజక వర్గ ప్రజలకు పాదాభివంద నాలును తెలియచేస్తున్నానన్నారు. ఈ కార్యక్ర మానికి వేలాదిగా బడుగు, బలహీన, మైనా రిటీ వర్గాల ప్రజలు, మహిళలు వేలాదిగా తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. యాత్రను సక్సెస్ చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు ,అన్ని వర్గాల ప్రజలకు పేరు పేరునా శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

2024 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందచేసిన అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకాష్ గారు.రాజంపేట నియోజకవర్గ పరిధిలోని నందలూరు మండల అధ్యక్షులుగా నార్ల వెంకటేష్, ఒంటిమిట్ట మండల అధ్యక్షులుగా కే వేణుగోపాల్ రెడ్డి, సుండుపల్లె మండల అధ్యక్షుడు హఫీజ్ వుల్లా ను ప్రకటించారు. రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండల అధ్యక్షులుగా ఉదయగిరి వెంకటసుబ్బయ్య నియమించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ సంబంధించి గురు ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా, పాలెం నారాయణ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ గా నియమించారు. ఈ కార్యక్రమంలో అల్లాబకాష్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అల్లా బకాష్ గారు ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి చార్లెస్, డిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ అమీర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ, రాయచోటి మండల అధ్యక్షులు నూరుల్లా, ఖాదర్ ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

రాయచోటిలో హిందూ చైతన్య వేదిక నగర కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-రాయచోటి: హిందూ సంస్కృతి యొక్క సాంస్కృతిక మరియు చారిత్రక పునరుజ్జీవనం కొరకు పాటు పడడం తో పాటుగా కులాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి హిందూ ఏకీకరణ సాధించడమే లక్ష్యంగా హిందూ చైతన్య వేదిక పని చేస్తుందని హిందూ చైతన్య వేదిక రాష్ట్ర సహకార్యదర్శి బండి బాలాజీ గారు తెలియజేశారు. నగర సంయోజక్ గా నంద్యాల లక్ష్మీకర్, సహ సంయోజక్ లుగా గొల్ల శ్రీరాములు, దేవేంద్ర, రవిశంకర్, సభ్యులుగా నాగార్జున, శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్, ఓబుల్ రెడ్డి, జనార్ధన, కుమారస్వామి, సాగర్, రూపేష్, నివాస్ లు బాధ్యత తీసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ వేణు, హిందూ చైతన్య వేదిక జిల్లా సహ సంయోజక్ సుజన్ కుమార్, వేల్పుల వెంకటరమణ పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించండి

ఉప ముఖ్యమంత్రికి రూట నాయకుల వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ఎస్ఎస్‌సి విద్యార్థులకు మైనారిటీ సంక్షేమ శాఖ విభాగం సిఈడి ఎం ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించండని కడప క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ బాషా కు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్‌లు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యా ర్థుల పరీక్షల సన్నద్ధం కొరకు స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగ పడుతుందనీ, వీలైనంత త్వరగా అందించాలని కోరారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న ఎస్ ఎస్ సి మెటీరియల్ ఎందుకు సరఫరా చేయలేదని ప్రశ్నించారు. వారంలోపు ఎస్ఎస్‌సి మెటీరియల్ అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర నాయకులు షాహిదుల్లా, ముహమ్మద్ అయ్యూబ్, సయ్యద్ సిరాజుద్దీన్, అఫ్జల్ బాషా, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడానికే ఆడుదాం..ఆంధ్ర

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామీణ క్రీడా కారులను వెలికి తీయడం కోసమే ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మండల వై.కా.పా.కన్వీనర్ యదు భూషణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయతీలో నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభిచారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వ తేదీ వరకు47 రోజుల పాటు ఆడు దాం ఆంధ్ర క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యం.పి.డి. ఓ .శేఖర్ నాయక్,మాజీ వైస్.యం.పి.పి.2.గాలి శ్రీనివాసులు, మాజీ యం.పి.టి.సి.చిన్న రెడ్డి, సచివాలయం కన్వీనర్లు బ్రంహా నంద రెడ్డి,వెంకటాద్రి, వైకాపా యువ నాయకులు వెంకట శివా రెడ్డి,దాసరి మధు సూ దన్ రెడ్డి, కరునాకర్ రెడ్డి,శివ గంగి రెడ్డి,జిల్లా బి.సి. సెల్ కార్యదర్శి పరశు రామ్, క్రీడాకారులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం : టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే సాధ్యం అని టిడిపి నాయకులు బత్తిన ఆనంద్ యాదవ్, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, లాల్ బాష పేర్కొన్నారు. శుక్రవారం కోడూరు టౌన్‌లోని కృష్ణానగర్ లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి టిడిపి చిహ్నం అన్నారు. టిడిపి మేనిఫెస్టో తో వైసిపి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. 2024 ఎన్నికలలో ఆరాచక వైసిపి ప్రభుత్వానికి సమాధి కట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నా రన్నారు. టిడిపి అధ్వర్యంలో ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని బలపరు ద్దామని విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు వలిమికుమార్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



జగన్ కాన్వాయ్‌పై రాయి విసిరిన వ్యక్తి దివ్యాంగుడు కాదు

విశాలాంధ్ర-పులివెందుల: ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సింహాద్రిపురం మండల పర్యటనలో వివిధ ప్రభుత్వకార్యాలయాల ప్రారంభోత్సవానికి హాజరైన సమయంలో ఆయన కాన్వాయ్ పై గురజాల గ్రామానికి చెందిన ఒక దివ్యాంగుడు రాయి విసిరాడని కొన్ని పత్రికల్లో కథనాలు రావడం జరిగిందని, ఈ అంశంపై వాస్తవ విషయాలు విచారణ జరపగా, రాయి విసిరాడని చెబుతున్న కొమెర అప్పయ్య అనే వ్యక్తి వికలాంగుడు కాదని తమ విచారణలో తేలిందని వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, సింహాద్రిపురం మండల వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు గోగుల అజయ్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పయ్య అనే వ్యక్తికి ఎటువంటి వైకల్యంగాని, వికలాంగుల సర్టిఫికెట్ గానీ లేదని, గతంలో కాలువిరిగిందని సదరం సర్టిఫికెట్ కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వైకల్యం లేకపోవడంతో డాక్టర్లు సర్టిఫికెట్ తిరస్కరించారన్నారు. వైకల్య సర్టిఫికెట్ లేని వ్యక్తికి పెన్షన్ ఎలా వస్తుందని, సర్టిఫికెట్ రాకపోవడానికి ముఖ్యమంత్రి జగన్ కు ఎటువంటి సంబంధంలేదని తెలిపారు., ఇటువంటి అవాస్తవ విషయాలను ప్రచారం చేసి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడం మంచి పద్ధతి కాదని వారు హితవు పలికారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి విక లాంగునికి జగనన్న ప్రభుత్వంలో తప్పక పెన్షన్ వస్తుం దని , అలాపెన్షన్ రాని పక్షంలో తమ దృష్టికి తీసుకొని వస్తే పెన్షన్ వచ్చేలా సహాయ సహకారాలు అందిస్తా మని, తమకు లబ్ధి చేకూరలేదని దాదులు , ప్రతి దాదు లు చేయడం వల్ల, మన ప్రాంతానికి చెడ్డపేరు రావడం తప్ప, మరొక ప్రయోజనం లేదని తెలిపారు. ప్రజాస్వా మ్య వ్యవస్థలో హింసకు తావులేదని, అవయవాలులేని వికలాంగులను కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.

రాక్షస పాలనకు చరమగీతం పాడి రామరాజ్యం తెచ్చుకుందాం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రంలో రావణ కాష్టంగా పాలన జరుగుతోందని దీనిని అంత మొం దించి రామ రాజ్యం పాలన తెచ్చుకోవాలని రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకురాలు గంటా చైత్ర అన్నారు. శుక్రవారం ఒంటిమిట్టలోని రామాలయాన్ని ఆమె దర్శనార్థం ఒంటిమిట్టకు వచ్చారు. ఆమెకు ఒంటిమిట్ట టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, సిద్దవటం టీడీపీ నాయకులు గంజి సుబ్బరాయుడు, ఒంటిమిట్ట టీడీపీ నాయకులు పసుపులేటి వెంకటరమణ గజమాలతో స్వాగతం పలికారు. ఆమె రాక సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు రామాలయ కూడలికి చేరుకొని బ్యాండు మేళాలతో భాజాభజంత్రీలతో బాణాసంచా పేలుస్తూ రామాలయ మాడవీధుల గుండా ఊరేగింపు నిర్వహిం చారు. ఈ ఊరేగింపుకు ఒంటిమిట్ట మండలంలో పెద్ద ఎత్తున తెలుగు మహిళలు, టీడీపీ కార్యకర్తలు 800 మంది హాజరై ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె రామాలయం చేరుకొని మూల విరాట్‌ను దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి ఆమెకు తీర్థప్రసాదాలతో పాటు వేదపండితులు స్థలపురాణం వివరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక మాఫియా, మద్యం మాఫియా, శాండ్ మాఫియా, మట్టి మాఫియా, ప్రకృతిని కూడామాఫియా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఈ దేశంలో ఎక్కడా ఇలాంటి పాలన లేదని, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం చేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు రోజుల్లో రామరాజ్యం రావాలంటే మాజీ సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలో మనందరం పనిచేసి రాష్ట్రంలో టీడీపీని ఘన విజయంసాధించేందుకు టీడీపీ కార్యకర్త ప్రయత్నించి చంద్ర బాబును సీఎంగా చేయాల న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో టీడీపీ గాలి వీస్తోందని వైసీపీ గ్రాఫ్ పడిపోయిందని ఒకొక్కరే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు టీడీపీ, జనసేన వైపు చూస్తున్నారని వైసీపీ ఖాళీ అయ్యే రోజులు దగ్గరపడ్డా యన్నారు. రాజంపేట నియోజకవర్గంలో గంటా నరహరి నాయకత్వంలో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని మనందరం గంటా నరహరి అభ్యర్థిత్వాన్ని బలపరచి ఆయన అసెంబ్లీకి టీడీపీ తరపున పంపించే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలోటీడీపీ నాయకులు కొత్తపల్లె వెంకటయ్య, వల్లెపు వెంకటేశ్వర్లు (ఉపసర్పంచ్) తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, వల్లెపు రాజా, పిడుగు వెంకటశేషారెడ్డి, అచ్చెయ్య, తమ్మిశెట్టి చంద్ర, మాజీ గొల్లపల్లె సర్పంచ్ నరసింహులు, మహిళలు, పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన క్యాలెండరు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల ఎంఆర్సీ నందు డీఈఓ ఖాషయ్య ఆధ్వర్యంలో ఏపీటీ ఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. భాస్కర రెడ్డి, జిల్లా కార్యదర్శులు సి.కె.శ్రీనివాసులరెడ్డి, బి. రామ భూపాలరెడ్డి, సత్తార్, కె. వెంకట్రామిరెడ్డి, ఎస్ఎండి. యాసిన్, శేషారెడ్డి, ఆదిశేషారెడ్డి, రామ మోహనరెడ్డి, బాలయ్య, జానకిరెడ్డి, జె. సుబ్బయ్య, అన్వర్‌భాష, వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

రానున్న ఎన్నికలలో జగన్ ఓటమి ఖాయం : బీజేపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రానున్న ఎన్నికలలో జగన్ ఓటమి ఖాయం అని బీజేపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో ఏర్పా టుచేసిన విలేకరుల సమావేశంలో గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్క సారి ఛాన్స్ అంటూ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అవినీతి, అక్రమాలతో, దౌర్జన్యంతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. అభివృద్ధి శూన్యం అని ఎక్కడ పడితే అక్కడ అవినీతి, దోపిడి పాలనకు శ్రీకారం చుట్టారని, ప్రతి నియోజికవర్గంలో ఎమ్మెల్యేలు దోపిడి చేస్తూ కోట్లాది రూపాయలు అవినీతి సొమ్ముతో దోపిడి పాలనతోనే సరిపెడ్తున్నారని అన్నారు. ముఖ్యంగా తిరిగి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యేలు, మంత్రులు మరో ఛాన్స్ ఇయ్యండంటూ ప్రజలను వేడుకుంటున్నారని, మరో 5సంవత్సరాలలో దోపిడి చేయాలని ఆశ యంతో ఎమ్మెల్యేలు ఉం దారన్నా రు. ప్రధానంగా ప్రొద్దు టూరు ఎమ్మెల్యే ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా అపద్ధాలు చెప్పడంతోనే కాలాన్ని గడిపేస్తు న్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆవాజ్ యోజన పథకం ద్వారా రాష్ట్రంలోని పేదలకు ఇల్లు నిర్మానానికి నిధులు మంజూరు చేస్తే ప్రొద్దుటూరులో జగనన్నా కాలనీలో నిర్మించి ఇక్కడ లక్ష 80వేలు నిధులను కేంద్రమే నిధులు విడుదల చేస్తే గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. వాస్తవానికి ఇళ్ల నిర్మాణం పూర్తిచేయడంలో విఫలం చెందారన్నారు. రాష్ట్ర ఉద్యో గులకు జీతాలు సైతం ఇవ్వలేని దుస్థితి ఈ ప్రభుత్వా నిదే అన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ ఓటమి కాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకధార నరేంద్ర, సుబ్రమణ్యం, శరత్‌బాబు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో నలందా విద్యార్థులు

విశాలాంధ్ర-సిద్దవటం : రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీ నలందా విద్యార్థినీ, విద్యార్థు లు పాల్గొన్నారు. కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28, 29 తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో భాగంగా 28వ తేదీ సాయంత్రం శ్రీ నలంద పాఠశాల విద్యార్థుల తో ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకొట్టుకున్నా యని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి మరియు పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి , సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, సిద్దవటం, కడప మండలాల విద్యాశాఖ అధికారులు శంకరయ్య, పాలెం నారాయణ తదితరులు పాల్గొని ఈ విద్యార్థులను అభినందించారని వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పేరంపల్లి కొత్తవడ్డిపల్లి వద్ద కారు బైక్ ఢీ కొన్న ప్రమాదంలో రామాంజులు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు ఎస్సై వెంకట శివకుమార్ తెలిపారు.స్థానికుల కథనం మేరకు పసలవాండ్ల పల్లెకు చెందిన దళిత నాయకుడు దప్పు కళాకారుడు రామాంజులు శుక్రవారం సాయంకాలం గాలివీడు నుండి ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యంలో పేరంపల్లి కొత్తవడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల వద్దకు రాగానే ఎదురుగా నులివీడు నుండి గాలివీడుకు కారులో వస్తున్న పంచాయతీ కార్యదర్శి సురేష్ వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో రామాంజులకు బలమైన గాయాలతో పాటు కాలు విరిగినట్లుగా తెలిపారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం బాధితున్ని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా పేర్కొన్నారు .ఇదిలా వుండగా కారు నడుపుతున్న పంచాయతీ కార్య దర్శి మద్యం సేవించి వాహనం నడపడం వల్లనే ఈ ప్రమాదానికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



బలిజల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎవరు న్యాయం చేశారనేది, అలాగే బలిజ కులస్తులకు ఏం చేశారు స్పష్టం చేయాలని టిడిపి నాయకులు హరిప్రసాద్ ను వైసిపి బలిజ సంఘ నాయకులు తోట కృష్ణ, ఎస్ వి.రాము, పత్రి.రాజేశ్వరి, సుదర్శన్ రాయల్ లు అన్నారు. శుక్రవారం కడప నగరంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో బలిజ కులాల చెందినటువంటి పలువురు వైసిపి నాయకులు, కార్పొరేటర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఒక కులానికి ఒక పార్టీకి అంటగట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. టిడిపిలో ఎంతోమంది బలిజలను తొక్కేసిన చరిత్ర ఉందని, మాజీ మంత్రి బ్రహ్మయ్య దగ్గర నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన దుర్గాప్రసాద్ వరకు ప్రతి ఒక్కరు అనచివేతకు గురయ్యారని గుర్తు చేశారు. బలిజలకు వైసీపీ ఏం చేసిందో టిడిపి ఏం చేసిందో చర్చించేందుకు చర్చకు సిద్ధమా అంటూ స్పష్టం చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో కాకుండా ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివ కేశవ,సుబ్బయ్య, వెంకటేష్, బండి బాబు, మల్లేశ్వరి, ఉమామహేశ్వరి, శంకరాపురం సింధు, రామకృష్ణ కార్పొరేటర్లు రెడ్డి ప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనపై తులసిరెడ్డి ధ్వజం

విశాలాంధ్ర-వేంపల్లె: జగన్ పాలనపై పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లి లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు విద్యా శాపం, వసతి శాపం పథకాలుగా తయారయ్యాయన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి ఉన్నత విద్యను అందించాలన్న ఉన్నత లక్ష్యంతో 2008 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాలను అటు డిగ్రీ, ఇటు పీజీ విద్యార్థులకు ప్రారంభించింది దని తెలిపారు. అమ్మను మమ్మీ అన్నట్లు, నాన్నను డాడీ అన్నట్లు వైకాపా ప్రభుత్వం పై పథకాలకు జగనన్న విద్యా దీవెన ,వసతి దీవెన అని పేర్లు మార్చిందని, అంతటితో ఆగకుండా పీజీ విద్యార్థులకు వర్తించవని 2020 డిసెంబర్ 25న జీఓ 77 జారీ చేసిందని తెలిపారు.ఈ జీఓ వల్ల పేద విద్యార్థులు పీజీ విద్యకు దూరమయ్యారని వెల్లడించారు.సీఎం జగన్ పేద విద్యార్థుల పట్ల కంస, శకుని మామల తయారయ్యారని విమర్శించారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న చిత్తశుద్ధి ఉంటే వెంటనే జీఓ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. విద్యా దీవెన, వసతి పథకాలను పీజీ విద్యార్థులకు కూడా వర్తింపచేయాలని ఆయన సూచించారు.

విద్యాదీవెన పేద విద్యార్థులకు వరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల ద్వారా విద్యార్థులు లబ్ది పొంది ఉన్నత చదువులకు అవకాశం లభిస్తోందని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎస్.షాహీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ అబ్దుల్ ఖాదర్ పేర్కొన్నారు. శుక్రవారం వీరు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీప్రభుత్వం ఇప్పటి వరకు రూ.18,500,76 కోట్లు ఖర్చు చేయడాన్ని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఖర్చు చేసిన మొత్తం కంటే రూ.6,435 కోట్లు అధికమని వారు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలు ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి ఈ పథకాలు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వారు వివరించారు. తాజాగా ముఖ్యమంత్రి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి అర్హులైన విద్యార్థులకు రూ.584 కోట్లు విడుదల చేయడం హర్షనీయమన్నారు. పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌కు బంగారుబాటలు వేసుకోవాలని వారు ఆకాంక్షించారు.

మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో శుక్రవారం రోజున మున్సిపల్ ఆఫీస్ వద్ద చేస్తున్న ధర్నాలు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతంరెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడు తూ కార్మికుల వెంటే కాంగ్రెస్ పార్టీ ఉంటుం దన్నారు. కార్మిక సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. 2019 ఎలక్షన్ల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇప్పుడు మాట తప్పడం భావ్యం కాదని వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి ఒక్క రంగంలో కార్మికుల సమ్మెబాట పట్టడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గు చేటని వారు ఘాటు విమర్శలు చేశారు. కార్మిక వ్యతిరేక పార్టీ గా వైసీపీ ప్రభుత్వం తయారయిందని, తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి గారు చేసిన తప్పు తెలుసుకుని కార్మికుల అడుగుతున్న న్యాయమైన కోరికలను తీర్చి కార్మిక సంక్షేమానికి బాటలు వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబు ల్లా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు రెడ్డి,జిల్లా కార్మిక నాయకులు షాబుద్దీన్, కిషోర్, రాజేష్, రాజశేఖర్, మల్లీ, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, నందిమండలం వెంకటసుబ్బయ్య, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారధి ముఖ్యమంత్రి

పేదల పెన్నిధి వైఎస్ జగన్: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని పేద వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేస్తూ ఆర్థిక పరిపుష్టిని అందిస్తున్నారని తద్వారా లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు అయిందని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. స్థానిక పురపాలిక పరిధి 1వ వార్డు ప్రకాశ్‌నగర్ కాలనీలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు పర్యవేక్షకులు మోపూరి ప్రశాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. బాణాసంచా పేలుళ్లు, పూలమాలలతో వైసీపీ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. తేనేటి విందు ఇచ్చేందుకు పోటీలు పడ్డారు. వార్డు ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటి పరిష్కారానికి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్న కారణంగా ఆయా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. సీఎం జగన్ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతోందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రిని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలోని పింఛన్‌దారులకు ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదీన తలుపుతట్టి పింఛన్ మొత్తాలను అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. అలాగే రేషన్ బియ్యం సైతం ఇళ్ల వద్దకు చేరుస్తున్న ఖ్యాతి కూడా ఆయన సొంతం చేసుకున్నారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దండే రవిప్రకాశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంగన్‌వాడి, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో జగన్ సర్కారు పూర్తిగా విఫలం చెందిందని టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్ ముక్తియార్‌లు విమర్శించారు. శుక్రవారం అన్నా క్యాంటీన్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్‌నాయుడు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అంగన్వాడి వర్కర్లు, 4రోజులుగా మున్సిపల్ కార్మికులు వారి డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే ప్రభు త్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చాలిచాలని వేతనాలతో అంగన్వాడి టీచర్లు, మున్సిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే వారి డిమాండ్లు పరిష్కరించా లన్నారు. ఆందోళన చేస్తున్న అంగన్వాడి యూనియన్ మరియు మున్సిపల్ కార్మికుల యూనియన్లకు చెరొక రూ. 1లక్ష రూపాయలు విరాళంగా సురేష్‌నాయుడు మద్దతు తెలిపి అందచేశారు. అలాగే ఆందోళన చేస్తున్నన్ని రోజులు మధ్యాహ్నం భోజన వసతిని కల్పిస్తానని చెప్పారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి శూన్యం అని, కేవలం సెంట్రల్ లైటింగ్ వేసి అభివృద్ధిని భూతద్దంలో ఇక్కడి ఎమ్మెల్యే మున్సిపల్ పాలకమండలి చూపిస్తుందని అన్నారు. దోమల నివారణ, పారిశుద్ధ్యం పూర్తిగా విఫలం చెందారన్నారు. కార్యక్రమంలో ఈవి సుధా కర్‌రెడ్డి, నల్లబోతుల నాగరాజు, జీలానిబాష పాల్గొన్నారు.

వైవియు బీఈడీ ఎంఈడి ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో నవంబర్ మాసంలో జరిగిన బిఈడీ, ఎంఈడీ రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్.ఈశ్వర్ రెడ్డితో కలిసి విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఎంఈడిలో 72.34 శాతం ఫలితాలు వచ్చాయని, బీఈడీ లో 85.92 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. గణాంకాల ను విశ్లేషిస్తే బీఈడీ పరీక్షలకు 2,117 మంది విద్యార్థులు హాజరు కాగా 1,819 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంఈడీలో 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 34 మంది పాసయ్యారని తెలిపారు. త్వరితగతిన ఫలితాలు విడుదల చేసినందుకు పరీక్షల విభాగాన్ని వైస్ ఛాన్సలర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మమత, ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డా. మృత్యుం జయరావు పాల్గొన్నారు.

టిడిపి ఫోరం సమావేశానికి హాజరైన వేంపల్లె యువత

విశాలాంధ్ర-వేంపల్లె : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన టిడిపి ఫోరం సమావేశంలో వేంపల్లెకు చెందిన టిడిపి పార్టీకి చెందిన యువత పాల్గొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బెంగళూరులోని కెఎంఎం కన్వెన్షన్ హాల్ లో చేపట్టిన టిడిపి ఫోరం సమావేశానికి వేంపల్లె నుంచి పలువురు టిడిపి కార్యకర్తలు హాజరైనారు. టిడిపి ఫోరం సమావేశంలో యువతకు పార్టీ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించినట్లు టిడిపి యూత్ సభ్యుడు యాసిన్ తెలిపారు. ఫోరం సమావేశానికి టిడిపి పార్టీ యువత రాహుల్, గంగాధర్, వంశీ, శేఖర్ హాజరైన వారిలో ఉన్నారు.

రెవెన్యూ సమస్యలపైన దీక్ష చేపడుతా: ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా రెవెన్యూ భూసమస్య లపై రిలే నిరాహార దీక్షలకైన సిద్ధపడతానని, జనవరి 20వ తేది నుండి దీక్ష చేపడుతానని మం డల అధ్యక్షులు చిలెకంపల్లె వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అధికంగా భూసమస్యలు ఉన్నాయని, ప్రతి సారి జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు, జిల్లా అధికారులు, ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి దృష్టికి మండల సమస్యలు తీసుకెళ్ల డం జరుగు తుందని, సమస్యలు పరిష్కరించకపోవ డంతో త్వరలో బ్రహ్మంగారి మఠం సమస్య లపై రిలే నిరాహారదీక్ష చేపడుతా నని పేర్కొన్నారు. తనపై వచ్చే ఆరోపణ లు అవాస్తవమన్నారు. తన పైన వచ్చే ఆరోపణ లను నిరూపించాలని, నిరూపిస్తే దేనికైన సిద్ధం అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, పాల రామిరెడ్డి, రాజానాయుడు, రామయ్య, దీప్తి రమణా రెడ్డి, నారాయణరెడ్డి, జోగయ్య, బండి సుబ్బరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే వైసీపీ గెలుపుకు నాంది :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: సంక్షేమ పథకాలే వైసీపీ గెలుపుకు నాంది ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. పీలేరు మండలం గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాటలాడుతు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రవేశ పెట్టారన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేయనటువంటి విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాడు నేడు కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అవలంబించేదానికి అనుకూలంగా ఆధునిక పద్ధతులతో పాఠశాలలను రూపుదిద్దన ఘనత జగన్మోహన్ రెడ్డి నని తెలిపారు. కనుక ప్రజలందరూ కూడా ఆలోచన చేసి పథకాలు అమలు అవుతున్నటువంటి మన ప్రభుత్వాన్ని వైఎస్ఆర్సిపి పార్టీని మరొకసారి దీవించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథ్ రెడ్డి,ఎంపీపీ సతీష్ రెడ్డి, పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, జడ్పిటిసి రత్న శేఖర్ రెడ్డి,వైయస్సార్ సిపి యువ నాయకులు జీవి రాకేష్ రెడ్డి, ఎస్ వి ఎస్ ఎస్ కళ్యాణ మండపం చైర్మన్ కృష్ణా రెడ్డి, వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు ఎమ్మెస్ జావిద్, మరియు మార్కెట్ డైరెక్టర్ నరేష్ రెడ్డి, పంచాయతీ ఈవో ప్రసాద్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్,వీఆర్వో ఎర్రయ్య, మైనారిటీ జనరల్ సెక్రెటరీ హుమాయున్, వైయస్సార్ సిపి కార్యకర్తలు మరియు వైయస్సార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జా కు గురైన భూమి విద్యానగర్ ఎస్సీ కాలనీదే: తహసీల్దార్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం ముడుపులవేముల పంచాయతీ విద్యానగర్ ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు దశాబ్దాల కాలం నుంచి పశువుల మంద వేసి సంక్రాంతి పండుగ జరుపుకునే సర్వే స్థలాన్ని సర్వే నంబర్ 404 లో ఒక వ్యక్తి కబ్జా చేశారని ఈనెల 27 వ తేదీ జరిగిన ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ లో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడడంతో దానికి తహసీల్దారు గారు స్పందించి కబ్జా గురైన భూమిని సర్వే చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడంతో తహసిల్దార్ ఆదేశాల మేరకు నేడు ముడుపుల వేముల పంచాయతీ వీఆర్వో శాంత కుమార్ రెడ్డి, సర్వేయర్ రామకృష్ణ లు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పాలకుంట శ్రీనివాసులు, విద్యానగర్ కాలనీవాసులు సమక్షంలో సర్వే నెంబర్ 404 లో కబ్జాకు గురైన భూమిని సర్వే చేయడంతో 29 సెంట్లు స్థలం కబ్జా కు గురైందని గుర్తించి సర్వే చేసి విద్యానగర్ ఎస్సీ కాలనీ ప్రజలకు హద్దులు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు హరినాథ, ముల్లంగి గురవయ్య, మల్లికార్జున, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్యామల చండీ హెూమానికి రండి

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మూడు రోజులపాటుసాగే యాగం

కిషోర్ కుమార్ రెడ్డికు స్వాగతం పలికిన దొరస్వామి నాయుడు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మదనపల్లిలో మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమానికి, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు కట్టా దొరస్వామి నాయుడు ఆహ్వానపత్రిక అందజేశారు. చంద్రబాబు నాయుడు 2024 వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తంబళ్లపల్లెకు చెందిన కట్టా దొరస్వామి నాయుడు మదనపల్లె పట్టణంలోని కల్యాణ మండపంలో శ్రీ దశ మహావిద్య సమేత మహారాజ శ్యామల చండీ హెూమం జనవరి 6,7,8 తేదీలలో జరుగుతున్న కార్యక్రమానికి కిషోర్ కుమార్ రెడ్డికు టీడీపీ నాయకులు దొరస్వామి నాయుడు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు అవుతున్నట్లు తెలిపారు.

ఉచిత పథకాల పేరుతో ఆటో కార్మికుల కడుపు కొట్టొద్దు

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-పీలేరు: -రాష్ట్రంలో ఉచిత పథకాల పేరుతో ఆటో కార్మికుల కడుపులో కొట్టకండి అని స్వార్ధ రాజకీయాల కోసం ఆటో కార్మికుల కుటుంబాలను వీధిపాలు చేయొద్దు అంటూ ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం కలకడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా 10 లక్షల పైబడి ఆటో రంగం మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కుటుంబాలను రాష్ట్రంలో స్వార్ధ రాజకీయాల కోసం ఉచిత పథకాల పేరుతో ఆటో రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఆటో కార్మికుల కుటుంబాలను వీధిపాల చేసే ఆలోచనలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ,ఆటో స్పేర్ పార్ట్స్ ధరలు పెరిగాయని ఇన్సూరెన్స్ ధరలు పెంచి ఆటో కార్మికుల జీవనంపై దెబ్బ పడుతోందని తెలిపారు. ఒకవైపు కర్ణాటక మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో ఉచిత పథకాలు వల్ల ఆటో కార్మికులు ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పరిస్థితి మన రాష్ట్రంలో రాకుండా ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆయన తెలిపారు. రోజురోజుకు ఆటోరంగం విస్తరిస్తున్నదని,ఆటో కార్మికులను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జలాలుద్దీన్ అజ్మతుల్లా ఖాన్,బాబా ఖాన్, మహమ్మద్ ఆలీ, మహబూబ్ భాషా పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు సమావేశానికి జనసేన పార్టీ నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లి: జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మరియు జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో .జనసేన నాయకులు కార్యకర్తలు వీరమహిళలతో కలసి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో సమావేశానికి శుక్రవారం వెళ్లారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రెటరీ సనా ఉల్లా, టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, రామసముద్రం మండలం అధ్యక్షులు చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డెమ్మ, గిరి, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, రూరల్ జనరల్ సెక్రెటరీ జంగాల గౌతమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు టీడీపీ అధికారంలోకి రావాలి

బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ నేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పేదలకు చేయూత నివ్వడం వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన పీలేరు పట్టణంలోని పాలాలవీధి పెద్దమసీదువీధి,జండా మానువీధి బలిజ వీధి, తదితరులు ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా కరపత్రాలు పంచారు. ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అందించి,పండుగ కానుకలతోపాటు వారికి అన్ని విధాలుగా ఆదుకొని సంపన్నులు చేయడమే తెలుగుదేశంపార్టీ లక్ష్మమని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పెట్టిన సంక్షేమ పథకాలు జగన్ రెడ్డి రద్దు చేసి ప్రజలకుమోసం చేశారని,టీడీపీ అధికారంలోకి రాగానే వాటిని పునరుద్దరణ చేసి మరిన్ని కొత్తపథకాలతో మీ ముందుకు తీసుకో రావాలన్నదే చంద్రబాబు సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర-కలికిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు మంగళవారం కలికిరి మండలంలోని గుట్టపాలెం, సచివాలయం-1 లో అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలు ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడలను మాజీ మార్కెట్ ఫెడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి , ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఎంపీడీవో గంగయ్యలు ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిభా వంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు వేంపల్లి బావాజీ, ఫయాజ్, కార్యకర్తలు మధు ,సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేంద్ర పరిశీలకులు ప్రకాష్ కిచ్చి వెల్లడి

విశాలాంధ్ర-గుర్రంకొండ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజలకు అందరికీ చేరవేయాలని ఉద్దేశంతోనే. పథకాలపై, కేంద్ర బృందం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం జెడ్పీ హైస్కూల్లో ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సభ లో కేంద్ర పరిశీలకులు ప్రకాష్ కిచ్చి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ రెహమాన్ ఖాన్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వానాని అన్నమయ్య జిల్లాలోని అన్ని మునిసిపాలిటీ పట్టణాలలో అవగాహన కార్యక్రమం చేపట్టామని ,సంక్షేమ పథకాల ప్రజలకు అందుతున్న విధానాలను, అధికారుల పనితీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాగుందన్నారు అన్ని పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లలో కేంద్ర బృందానికి రాష్ట్రంలో అమలవుతున్న పథకాల విధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, జడ్పిటిసి సద్రీన్,ఆర్ బి కె చైర్మన్ జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రవి నాయక్ ,ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర, మండల కన్వీనర్ ముక్తియార్అలీ ఖాన్, గుర్రంకొండ సర్పంచ్ మెహతాజ్ , డిపి ఈ ఓ, మండల స్థాయి ఉన్నతాధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

హెచ్ బి పరీక్షలపై ఏఎన్ఎం లకు శిక్షణ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి జిల్లా ఆస్పత్రి భవనంలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సుకు అన్నమయ్య జిల్లా నుంచి డిఎంఅండ్ హెచ్ ఓ మరియు డిపిఎంఓ దేవదాస్ హాజరయ్యారు. ఆస్పత్రి ఆర్ ఎంఓ డాక్టర్ ప్రసాద్ రాజు అధ్యక్షతన సబ్ డివిజన్ లోని లకు పరీక్షపై హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది శ్రీధర్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, మదనపల్లి డివిజన్ లోని ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

మీట్స్ కళాశాలలో ధాన్యాలపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ వారు "మిల్లెట్స్ మేళా" ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు వివిధ రకాల మిల్లెట్స్ ను ప్రదర్శించి వాటి ఉపయోగాల గురుంచి వివరించారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ శతాబ్దాలుగా మిల్లెట్లు మన ఆహారంలో అంతర్భాగంగా ఉన్నాయి అని, అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, మిల్లెట్లు తక్కువ నీరు ఇన్‌పుట్ అవసరాలతో పర్యావరణానికి కూడా మంచివి అని అన్నారు. ఎం. బి.ఏ విద్యార్థులు అవగాహన కల్పించడం మరియు మిల్లెట్ల ఉత్పత్తి వినియోగాన్ని పెంచే ఆలోచనలు వివరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇవి మనిషికి వచ్చే రకరకాల వ్యాధులను దరిచేరనివ్వవు అని అన్నారు. విద్యార్థులు వీటి గొప్పదనం గురుంచి తెలుసుకొని అందరికి వివరించడం మంచి విషయం అని అన్నారు. కార్యక్రమం లో కళాశాల ఎం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర- కమలాపురం : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకుబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని శుక్రవారం నగర పంచాయతీ పరిధిలోని 16 ,17వ బూతులలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాకడప పార్లమెంట్ టిడిపి మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాషా మాట్లాడుతూ ఈ దుష్ట పరిపాలనను అంతమొందించాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుత్తా నరసింహారెడ్డి నీ గెలిపించి తీరాలని అవసరం ఎంతో ఉందని తెలిపారు. 16.17వ వార్డు ప్రజలకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ 2024లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇచ్చే సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ వార్డుఅభ్యర్థి శ్రీకాంత్ చిన్న కృష్ణారెడ్డి యూనిట్ ఇంచార్జ్ అబ్దుల్ నబీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"జుమా నమాజ్" ఆచరించడం మనసుకు ప్రశాంతత నిచ్చింది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, తెలుగుదేశం పార్టీ కడప ఇంచార్జ్ శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి గార్ల కుమారుడు శ్రవణ్ రాజ్ రెడ్డి నేడు కడప నగరం, ఏడు రోడ్ల మసీదు లో తన ముస్లిం మిత్రులతో కలసి "జుమా నమాజ్" ఆచరించారు. ముస్లిం సోదరుల కు శుభదినమైన శుక్రవారం ప్రార్థన (జుమా నమాజ్) లో పాల్గొనటం మనస్సుకు ప్రశాంతతను సంతోషాన్ని కలిగించిందని అన్నారు. జుమా నమాజ్ అనంతరం ముస్లిం సోదరులతో స్థానిక యువతతో పరస్పర శుభాకాంక్షలు తెలుపుకొని కాసేపు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డెప్పగారి శ్రవణ్ రాజ్ రెడ్డి తో పాటు జియాఉద్దీన్, జహీర్ , మహమ్మద్, నాయబ్, జహంగీర్, సుహైల్ , షేక్ షా, మన్సూర్, నిసార్, అఖిల్, ఇస్మాయిల్ ఖాన్,తాహిర్, ఇర్ఫాన్,ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడా మైదానం తయారీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఐ టౌన్ చర్చ్ సమీపంలోక్రీడా మైదానంఆడుదాం ఆంధ్ర క్రీడల మైదానం కోసండోజర్ యంత్రంతో మైదానాన్ని తయారీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే రవీ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ క్రీడా పోటీలకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌ను సర్వనాశనం చేసిన సీఎం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్ర బడ్జెట్ను సర్వనాశనం చేశారని టిడిపి కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి అమీర్ బాబు, సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి విమర్శించారు. శుక్రవారం బాబు షూరి టీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో 25వ డివిజన్ అన్నమయ్య సర్కిల్ నుంచి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరిగి సామాన్య మధ్యతు ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల ధరలను సీఎం జగన్మోహన్ రెడ్డి పెంచేశారని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అని ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని పేర్కొన్నారు. టిడిపి హామీలను జగన్ కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. మా నాయకులు చంద్రబాబు నాయుడు మినీ మహానాడులో ఇచ్చిన ఆరు వాగ్దానాలు ప్రజల మనసులలో నిలిచిపోయా యన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం గ్యాస్ వంటివి ఆకట్టుకునే విధంగా ఉన్నాయ న్నారు చంద్రబాబును రాజకీ యంగా ఎదుర్కోలేక అక్రమ కేసు లు పెట్టి జైల్లో నిర్బంధం చినప్పటికీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయడం తెలుగుదేశం పార్టీ క్యాడర్లో మరింత జోష్ నింపిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, ఓబుల్ రెడ్డి, మైనార్టీ నాయకులు నాసర్ అలీ, ఇమ్రాన్ ,నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, రవి, శంకర్ మామిళ్ళ శివ, 25వ డివిజన్ ఇంచార్జి చంద్రమౌళి, గంధం లక్ష్మణుడు, చిప్పగిరి మీనాక్షి, స్వర్ణలత, అరుణ, మాధవి, అమరావతి, మల్లేశ్వరి నిర్మల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్. కొండయ్య వారి ఆధ్వర్యంలో హీమోగ్లోబిన్ టెస్టింగ్ పై ఏ. ఎన్. ఎమ్ లకు శిక్షణ అన్నమయ్య జిల్లా లోని మదనపల్లె, రాయచోటి,రాజంపేట డివిజన్ లలో ఇస్తున్నట్లు అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (.డి.పి.ఎమ్.ఓ)డాక్టర్ రియాజ్ బేగ్ తెలిపారు. మొదటి రోజు రాయచోటి డివిజన్ పరిధిలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 156 సచివాలయములలో పనిచేస్తున్న ఏ. ఎన్. ఎమ్ లకు జిల్లా కేంద్రం లోని రాయచోటి ఎన్. జి.ఓ.హోమ్ లో ట్రూ కంపెనీ హెచ్.బి.మీటర్స్ యొక్క సర్వీస్ ఇంజినీర్ ఏ. మహబూబ్ బాషా శిక్షణ ఇచ్చారు. ఈ హెచ్.బి.మీటర్స్ హైదరాబాద్ కు చెందిన శ్రీ సాయి శ్రీనివాస్ ఏజెన్సీస్ వారి తరపున జిల్లాలోని 501 సచివాలయ ఏ. ఎన్. ఎమ్ లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ హెచ్.బి.మీటర్లు ఎలా ఉపయోగించాలి,ఎలా ఛార్జింగ్ పెట్టుకోవాలి,లాన్ సెట్స్ ఎలా వాడాలి,లబ్దిదారుల నుండి రక్తం ఎలా సేకరించాలి, కోడింగ్ ఎలా ఇవ్వాలి,హెచ్.బి.రీడింగ్ ఎలా గుర్తించాలి, క్రాస్ చెక్ ఎలా చేయాలి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.మొదట సర్వీస్ ఇంజినీర్ పై అంశాలపై చేసి చూపించారు. అనంతరం ఏ. ఎన్. ఎమ్ ల ద్వారా చేయించారు. అనంతరం ఈ శిక్షణ లో ఏ. ఎన్. ఎమ్ లకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు.అనంతరం డి.పి.ఏ..ఓ డాక్టర్ రియాజ్ బేగ్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, కిశోర బాల,బాలికలలో మరియు వ్యాధిగ్రస్తుల లో ఈ హెచ్.బి.రీడింగ్ లను బట్టి వారి ఆరోగ్య పరిస్థితి నిర్ధారణ వైద్యులు చేస్తారని మరియు చికిత్స ఇస్తారని కావున ఏ. ఎం.ఎమ్ లు వారి పరిధిలోని ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో రాయచోటి డివిజన్ పరిధిలోని 156 మంది ఏ. ఎన్.ఎమ్ లు పాల్గొన్నారు.

నేడు ఆటో ద్విచక్ర వాహనం వేలంపాట

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు నేడు అనగా 30వ తేదీ సుండుపల్లి పోలీస్ స్టేషన్లో ద్విచక్ర వాహనం తో పాటు ఆటో వేలం పాట నిర్వహిస్తారని సుండుపల్లి ఎస్సై రామకృష్ణారెడ్డి తెలిపారు. అక్రమంగా నాటు సారాయి తరలిస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని గతంలో సీజ్ చేశారని వాటిని వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తి కలవారు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన తెలియజేశారు.

'మైసూరా' కార్యాలయం వద్ద సందడి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి కార్యాలయం వద్ద శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. రాణివనం ప్రాంతంలోని కార్యాలయం వద్ద నూతన సంవత్సర ముందస్తు వేడుకలు మైసూరా అనుచరులు, అభిమానులు, కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మైసూరా చేత భారీ కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచుకున్నారు. కార్యాలయం వెలుపల పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. మైసూరాను పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మైసూరాతో కొద్దిసేపు భేటీ అయి రాజకీయంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో ఏఐటియుసినాయకుడుపి చంద్రశేఖర్ సిఐటియుసి ఏఐటీయూసీ సిఐటియుసి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఆధ్వర్యంలో శుక్రవారం18 రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి తమ మద్దతు తెలిపేందుకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడిలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.అంగన్వాడీలతో చర్చల విషయంలో ప్రభుత్వానిది పూర్తి బాధ్యతా రాహిత్యమని, చర్చలు పరిష్కరించే దిశగా కాకుండా బెదిరించే ధోరణితో మంత్రి, అధికారులు వ్యవహరించారని రాష్ట్ర విమర్శించారు. తాజాగా సుప్రీంకోర్టు 20 22 ఏప్రిల్ 21నఅంగన్వాడిలందరికీ చట్టం 1972 ప్రకారం మూడు నెలలుగా చర్యలు తీసుకోవాలని తీర్పునిచ్చింది సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరించడం వర వారి పనిని బయట వారితో చేయించడం సమ్మెను విరివించడం ప్రయత్నించడం ఇటు వంటి పరిశ్రమకు వివాదాలు చట్టప్రకారం నేరం అనే విషయంఅని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఈనెల 12వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం పెంచుతామని గతంలో ఈ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలనేవి ప్రధాన డిమాండ్లు. వీటితోపాటు కేంద్రంతో ముడిపడిన కనీస వేతనం రూ.26 వేల అందరికీ పెన్షన్, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్లు ఉన్నాయి. అంగన్వాడీ టీచర్లకు తెలంగాణ రాష్ట్రంలో 9,150, ఆయాలకు 5,550 రూపాయలు ఇస్తుండగా, ఆంధ్ర రాష్ట్రంలో ఇవి వరుసగా 7,000, 4,750 రూపాయలుగా ఉన్నాయి. దీని అర్థం ఏమిటంటే ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్‌కు 2,150, ఆయాకు 800 రూపాయలు తక్కువ వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది. జగన్ ఇచ్చినటువంటి హామీ మేరకు అదనంగా వెయ్యి రూపాయలు కలపడం అంటే టీచర్ కు రూ.3,150 ఆయాకు రూ.1,800 అదనంగా ఈ ప్రభుత్వం ఇప్పటికే పెంచి ఉండాలి. పెరిగిన ధరలకనుగుణంగా కరువు భత్యం కింద మరో రూ .3,630 పెంచాలిఅన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరించడం, వారి పనిని బయట వారితో చేయించడం, సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించడం వంటివి పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం నేరం. ఇటువంటి నేరాలకే నేడు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటోంది. అంటే తన హామీ మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం దీనికి మించి వెయ్యి రూపాయలు జీతం పెంచాలి. ప్రజలకు కొన్ని పథకాలు ద్వారా లబ్ధి చేకూరిస్తే సంతృప్తి పడిపోతారు అనే భావం మన ప్రభుత్వంలో ఉన్నట్లు కనబడుతోంది. కానీ వీటికి మించి ప్రజలు ఆత్మాభిమానం, గౌరవం, గుర్తింపు, స్వేచ్ఛ వంటి ఆర్థికేతర అంశాలు కూడా కోరుకుంటారు అన్నది పక్క రాష్ట్రంలో మొన్న జరిగిన ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నాయి. జగన్ ప్రభుత్వం గుణపాఠాలు తీసుకుంటుందా అన్నది పెద్ద ప్రశ్న. హామీని అమలు చేయకపోవడం, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం వంటి నేరాలకు ప్రజా కోర్టులలో మాత్రం శిక్షలు తప్పకుండా ఖాయమని అనేక ఎన్నికలలో ప్రజలు స్పష్టం చేస్తూనే ఉన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఆయన తెలిపారు ఏఐటియుసి, సిఐటియుసి సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా కార్మికవర్గాన్ని సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తప్పుడు వైఖరి విడనాడాలని కోరారు. రాష్ట్రంలో 56 వేల అంగన్వాడీ కేంద్రాలలో లక్షా ఆరువేల మంది టీచర్లు హెల్పర్ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని రంగాలను, ప్రజా సంఘాలను కలిపి కార్మికులకు మద్దతుగా చలో విజయవాడ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అంతకుముందే అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యలు ప్రశ్నించాలని మోకాళ్లపై పైన కూర్చుని నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ క్లస్టర్ అధికారిని రాణి జ్యోతి సిఐటియుసి జిల్లా నాయకురాలు ఆర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న అంగన్వాడి, వాలంటీర్స్,సర్వ శిక్ష అభియాన్, మున్సిపల్ ఉద్యోగులను తీసేస్తామని, నోటీసులు ఇవ్వడం, మెమోలు పంపడం ద్వారా ఉద్యమాలను ఆపలేరని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్. నాగసుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక హోచిమిన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ చిన్న ఉద్యమం జరిగినా సమస్య లు పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యమాల అణిచి వేతకే ప్రాధాన్యతని ఇస్తుందని అందులో భాగంగానే వాలిం టీర్లకు నోటీసులు పంపి తీసివేయడం బ్రిటిష్ ప్రభుత్వ పాలన తలపిస్తుందని విమర్శించారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు ఉద్యోగులు, కార్మికులు ఏమాత్రం భయపడరన్నా రు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్,ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి. బాదుల్లా, నగర కార్యదర్శి ఉద్దే. మద్దిలేటి, నగర అధ్యక్షులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

18వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరసలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అంగన్వాడీలు ఎదుర్కొం టున్న సమస్య లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాథ నాయక్,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి ల ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్లు 18 వ రోజు సుండుపల్లె మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి వర్కర్లు కోరుతున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు సుజాత, రజిని, రామతులసమ్మ, విజ య, సంధ్య, భారతి, రేణుక, లోకేశ్వరి, అనురాధ, ఇందిరా, భారతి, రమణకుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వ్యవసాయ రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు మలిశెట్టి జితిన్ డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్వేల్ మండలంలోని వెంకటరాచపల్లి పంట పొలాల వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంభవించే ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఇలాంటి సమయంలో ప్రభుత్వాలు ముందు వచ్చి రైతులకు 90 శాతం సబ్సిడీ తో పురుగు మందులు, ఎరువులు, విత్తనాలతో ఇవ్వాలన్నారు.బ్యాంకు పాత బకాయిలు మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మిచౌంగ్ తుఫాన్ వలన దెబ్బతిన్న పండ్లతోటల రైతులకు నష్టపరి హారం మంజూరు చేసి భరోసా కల్పించాలన్నారు.ఈ సమా వేశంలో రైతులు మలిశెట్టి రాహుల్, వెంకటయ్య,చంగయ్య, నారాయణ, సుబ్బరాయుడు,మణి, ఈశ్వరయ్య,రెడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు.

హైవే బాధితులకు ఇంటి పట్టాలిస్తాం

సమస్యలను పరిష్కరిస్తాం: ఆర్డీఓ

విశాలాంధ్ర - చెన్నూరు : జాతీయ రహదారి విస్తరణలో ఇల్లు స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇంటి పట్టాలు ఇస్తామని అలాగే హైవేలో ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరి స్తామని ఆర్డిఓ మధుసూదన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కనపర్తి గ్రామ పొలాల్లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, బాధితులకు సంబంధించిన సమస్యలను అలాగే జాతీయ రహదారిలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనుల గురించి ఆర్డీవో దృష్టికి తీసుకుపోవ డం జరిగింది, కాగా ఆర్డిఓ మాట్లాడుతూ కమలాపురం శాసనసభ్యులు పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ రహదారి కొత్త రోడ్డు వద్ద గల సమస్యల ను, అలాగే రోడ్డు విస్తరణలో భాగంగానష్టపోయిన బాధితులకు ఇంటిస్థలాలనుఇచ్చేలా చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా కనపర్తి లేఅవుట్లలో స్థలాలను పరిశీలించడం జరిగిం దన్నారు. అక్కడ జగనన్న లేఅవుట్ల కు సంబంధించి 987 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిం దన్నారు. కాగా జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులు 256 మంది ఉండగా, స్థానికంగా 76 మంది లేరని మిగిలిన 180 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరుగుతుం దన్నారు. ఇందుకు సంబంధిం చిన లేఅవుట్ కూడా తయారు చేయడం జరుగుతుం దన్నారు. విరికి ఇచ్చే స్థలాలు ఎగువ ప్రాంతం గా ఉండి ఇంటికి అనువుగా ఉండే విధం గా స్థలాలు కేటాయి స్తామన్నారు. అంతే కాకుండా జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పెండింగ్ లో ఉన్న సర్వీసు రోడ్లు, డ్రైనేజీ పనులు, అలాగే బస్ షెల్టర్ అన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు తొందరగా జరిగే విధంగా చూడడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రఘురామి రెడ్డి, తాహశీల్దార్ పఠాన్ అలీ ఖాన్, సర్వేయర్ సోమశేఖర్, హౌసింగ్ ఏఈ మేనిల్, ఆర్ఐ, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాల అమలులో జగన్ ఫెయిల్: టిడిపి

విశాలాంధ్ర-పులివెందుల: నవరత్నాల అమలులో ముఖ్యమంత్రి జగన్ 85 శాతం ఫెయిల్ అయ్యారని టిడిపి పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి విడుదల చేసిన నవరత్నాలు- నవ మోసాలు అన్న పుస్తకా న్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ముఖ్యంగా పులివెందులలో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ అన్న కార్యక్రమం నిర్వహించడంలో ఈ ప్రాంత నాయకులు ఆశించిన స్థాయిలో విజయవంతం చేయలేదన్నారు. ఇదే విషయాన్ని మాజీ సీఎం చంద్రబాబు తనకు చెప్పినట్లు బుగ్గయ్య చౌదరి వెల్లడించారు. అయితే టిడిపి వర్గీయుల మధ్య ఉన్న విభేదాలు సర్దుకుపోయి అన్ని చక్క దిద్దుకుంటామని ఆయన వెల్లడించారు. కాగా జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు నకిలీరాలుగా గులకరాళ్లుగా మారాయిని ఎద్దేవా చేశారు. మొత్తం మీద వైసిపి రూపొందించిన మేనిఫెస్టోను అమలు చేయడంలో 85శాతం జగన్ విఫలమయ్యారని ఆరాధించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథరెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, గడ్డం అమర్, జగన్నాధరెడ్డి, రామగంగిరెడ్డి, నాగిరెడ్డి, అశోక్చ కంచిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్లొమా జర్నలిజంలో డిస్టింక్షన్ సాధించిన ఐజాక్

విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్స్ లో మైలవరం మండలం వద్దిరాలకు చెందిన దేవరింటి ఐజాక్ డిస్టింక్షన్ సాధించాడు. శుక్రవారం ఉదయం గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రావు మరియు రాష్ట్ర అధికార భాష సంఘము చైర్మన్ విజయ్ బాబు చేతుల మీదుగా సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా ఐజాక్ మాట్లాడుతూ జర్నలిజం కోర్స్ లో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధిం చడం సంతోషం అయితే ఇరు వురు చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం గర్వాం గా ఉందని తెలిపారు. ఈ కార్య క్రమం లో ఆచార్య నాగార్జున యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు, అధికార భాష సంఘం చైర్మన్ విజయ్ బాబు, ప్రెస్ అకాడమీ సెక్రటరీ బాల గంగాధర్ తిలక్, ది హిందూ దినపత్రిక ఎడిటర్ అప్పాజీ, కోర్స్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, రాష్ట్రములోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను వేధించడం సరికాదు

విశాలాంధ్ర - చెన్నూరు : సూపర్వైజర్ నాగరత్నను అంగ న్వాడీలను వేధించడం సరికాదని మానసిక శోభకు గురి చేస్తున్నా రని వారు ఏదైనా చేసుకుంటే అందుకు సూపర్వైజర్ నాగరత్న నే కారణమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ మోకాళ్లపై నిలబడి పోర్ల దండాలు పెట్టి నిరసన తెలిపిన అంగన్వాడీలు తమకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి. ఎం. ఓబులేసు అంగన్వాడీలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్క ర్ల సమస్య లు పరిష్కరిం చాలని 18 రోలుగా సమ్మె చేస్తుంటే చిన్న మాచుపల్లి సూపర్వై జర్ నాగరత్న అంగన్వాడి టీచ ర్లను ఆ యాలను బెదిరించి మానసి కంగా ఇబ్బంది పెట్టి అంగన్వాడి కేంద్రాల ను తెరిపించాల్సిందే లేకుంటే మీకు ఉద్యోగాలు ఉండవు అని బెదిరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని వారు హితవు పలికారు. మా వేతనాల పెంపు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసే వరకు సమ్మె కొనసాగుతుం దని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మ, రెడ్డమ్మ, లక్ష్మీదేవి, సిఐటి యు నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలకు ప్రతిరూపం విశాలాంధ్ర

కేలండర్ ఆవిష్కరణలో తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: విశాలాంధ్ర దినపత్రిక వాస్తవాలకు ప్రతిరూపమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో విశాలాంధ్ర దినపత్రిక నూతనంగా రూపొందించిన 2024 సంవత్సరం కేలండర్ను శు క్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేలండర్ అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బల హీన వర్గాల సమస్యలపై స్పందిం చడంలో విశాలాంధ్ర దిట్ట అన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ, సామాజిక తాజా వార్తలు అందించడంలో విశా లాంధ్ర దినపత్రిక పేరు ప్రఖ్యాతులు సాధించిందన్నారు. ఎన్నో సంచలనా లకు మారుపేరుగాం చిన విశాలాంధ్ర దినపత్రిక మున్ముందు కూడా ఇదే ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాం క్షించారు. కేలండరు ఆవిష్కరణలో విలే కరి అమర్నాథ్రెడ్డి, కాంగ్రెస్ నాయకు లు సుబ్రమణ్యం, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, వినయ్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె టౌన్ పరిధిలో ఉన్న మధురెడ్డి కళ్యాణమం డపం లో ముతుకూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు కొప్పుల శివారెడ్డి వివాహానికి మునిసి పల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మెన్ వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జెసియస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్,వేంపల్లి , చక్రయపేట మండల నాయకులు పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు.

ఐశ్వర్య రైస్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:పట్టణంలోని టూటౌన్ సమీపంలో ఏర్పాటుచేసిన ఐశ్వర్య రైస్ షాపును మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, సినీహాట్ అధినేత రాజేశ్వరరెడ్డి, ఐశ్వర్యరైస్ ఎండి శ్రీధర్, ప్రెసిడెంట్ సతీష్కుమార్లు ప్రారంభించారు. ఐశ్వర రైస్ ఎండీ శ్రీధర్ మాట్లాడుతూ ఐశ్వర్య రైస్ వాడటం ఆరోగ్యానికి మంచిదన్నారు. దంపుడు బియ్యం షుగర్ పేషంట్లు వాడటం ఎంతో ఆరోగ్యకరంగా ఉం టుందన్నారు. ప్రొద్దుటూరులో ప్రప్రధ మంగా ఐశ్వర్య రైస్ను ప్రజలకు అందు బాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య రైస్ జీఎం లక్ష్మి శ్రీనివాస్, షాపు యజమాని మల్లికార్జునరావు, నంద్యాల కొండారెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.